ప్రజాగళం సభ విజయవంతం చేయాలి : నెహ్రూ

విశాలాంధ్ర - జగ్గంపేట : నేడు జగ్గంపేట కూడలిలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు నిర్వహించే ప్రజాగళం సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ కోరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ సోమవారం మధ్యాహ్నం 2:30 నిమిషాలకు ప్రజాగళం సభ జరుగుతుందన్నారు. చంద్రబాబు ప్రత్యేక హెలికాప్టర్‌లో మధ్యాహ్నం రెండు గంటలకల్లా జగ్గంపేట చేరుకుంటారని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సమన్వయంతో సభను విజయవంతం చేసేందుకు బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు.

వైయస్సార్‌పార్టీకి ఎదురు దెబ్బ

పెద్దనాపల్లిలో ఒక్కటైన రెండు వర్గాలు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ఎప్పటినుండో ఉంటున్న రెండు వర్గాలు ఈరోజు ఒక్కటయ్యాయి. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. పెద్దనాపల్లి గ్రామంలో ఎప్పటినుండో రెండు వర్గాలుగా ఉంటున్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి వర్గం టీడీపీకి, సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్ వర్గం వైసీపీకి నేటి వరకు మద్దతుగా ఉంటూ వస్తున్నాయి. అనూహ్యంగా సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాష్, ఎంపీటీసీ బుద్ధ సత్యవతి, మాజీ ఎంపీటీసీలు శిలపరశెట్టి వెంకన్న బాబు, బుద్ధ ఈశ్వరరావు వైసీపీకి రాజీనామా చేసి ఆదివారం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి వరుపుల సత్యప్రభ సమక్షంలో టీడీపీలో చేరారు. దీంతో పెద్దనాపల్లి గ్రామం మొత్తం టీడీపీకి మద్దతుగా మారిపోయింది.

అభాగ్యులకు భోజనం పంపిణీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి మల్లవరం గ్రామానికి చెందిన వుంగరాల రామ చంద్ర రావు (విఆర్ రావు) జయంతి సందర్భంగా లయన్ కొప్పిశెట్టి లక్ష్మయ్య బ్రహ్మార్పన్ లయన్స్ ఉచిత అభాగ్యుల భోజన పథకం మొదలై ఈ రోజుకి 477వ రోజు. ఈరోజు అన్నదాత స్వర్గీ య ఉంగరాల రామచంద్రరావు జయంతి సందర్భంగా వారి భార్య , కుమారుడు రవీంద్ర సహకారంతో బ్రహ్మార్పణలో అభాగ్యులకు భోజనములు, బట్టర్‌మిల్క్, సోప్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ చోడే శ్రీనివాస రావు, లయన్ బి శ్రీనివాస రెడ్డి, నున్న దత్తు, లయన్ రాయపరాజు, లయన్ పొన్నాడ పేరయ్య రాజు, ధూళిపూడి వెంకటరమణ(బాబి,) బాలాజీ తదితరులు పాల్గొన్నారు. వీరికి ఆ అభాగ్యుల ఆశీస్సులు అందజేశారు. వీరి సేవా దృక్పథానికి తాళ్లరేవు లయన్స్ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపినారు.

కేజీ గంజాయితో ఇద్దరు మైనర్లు అరెస్ట్

విశాలాంధ్ర - గండేపల్లి : వాహన తనిఖీల్లో భాగంగా గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామం వద్ద ఒక కేజీ గంజాయితో ఇద్దరు మైనర్ బాలురు పట్టుబడ్డారని గండేపల్లి ఎస్సై ఎస్ రామకృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా పెనుములూరుకు చెందిన ఇద్దరు మైనర్ బాలురు గంజాయి త్రాగుడకు బానిసై తునిలో గుర్తుతెలియని వ్యక్తి వద్ద ఒక కేజీ గంజాయి కొని వారి స్కూటీ డిక్కీలో పెట్టుకొని విజయవాడ వైపు వెళుతూ ఉండగా తాళ్లూరు దాటిన తర్వాత వెహికల్ చెకింగ్ చేస్తున్న గండేపల్లి పోలీస్ వారు వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఒక కేజీ గంజాయి మరియు నేరం చేయుటకు ఉపయోగించిన స్కూటీని స్వాధీనపర్చుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్సై తెలిపారు.

వైసీపీ విజయం ఖాయం : ముద్రగడ

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : ఈ సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ విజయం సాధిస్తుందని మాజీ మంత్రి, వైసిపి నేత ముద్రగడ పద్మనాభం పేర్కొన్నారు. ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి, రాచపల్లి, గజ్జనపూడి గ్రామాల వైసీపీ నేతలు, ముద్రగడ అభిమానులు వరుపుల సుబ్బారావుతో కలిసి కిర్లంపూడి ముద్రగడ నివాసానికి చేరుకున్నారు. వారికి ముద్రగడ తనయుడు గిరిబాబు స్వాగతం పలికారు. వైసీపీ నేతలను, అభిమానులను ఉద్దేశించి ముద్రగడ మాట్లాడుతూ ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజక అభ్యర్థిగా పోటీ చేస్తున్న వరుపుల సుబ్బారావును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలమల శెట్టి సునీల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం నీతి నిజాయితీగల నాయకుడని, ఎటువంటి పదవులు ఆశించకుండా వైసీపీలోకి రావడం శుభపరిణామం అన్నారు. ముద్రగడ పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదన్నారు.

నేడు చినరాజప్ప నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - సామర్లకోట : కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరఫున సోమవారం ఉదయం నామినేషన్ వేనున్నట్లు మాజీ మంత్రి పెద్దాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు నిమ్మకాయల చినరాజప్ప తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నామినేషన్ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రెండుసార్లు విజయం సాధించి మూడోసారి విజయం సాధించేందుకు చినరాజప్ప వేగంగా పావులు కదుపుతున్నారు. గతంలో తెలుగుదేశం అందించిన పాలనతో మూడోసారి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రచారంలో కూడా దూసుకుపోతున్నారు. అరాచక పాలన అంతమొందించి, పెద్దాపురం నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే

ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు

విశాలాంధ్ర - దేవరపల్లి : ఐదు సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిదేనని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు శనివారం దేవరపల్లిలో మూడు బొమ్మల సెంటర్ నుండి వైసీపీ ఎన్నికల ప్రచారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి పేదరిక నిర్మూలన చేశారని తెలిపారు. గోపాలపురం నియోజకవర్గంలో అభ్యర్థి హోంమంత్రి తానేటి వనితను రాజమహేంద్రవరం లోక్సభ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి గూడూరు శ్రీనివాసులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో వైసీపీ నేతలు కవల శ్రీనివాస్ పచ్చ రాంగోపాల్ , దుగ్గిన గంగాధరరావు , బాబిమాధవరపు వెంకటేశ్వరరావు, రాజు, సూరిశెట్టినాని, కామిశెట్టి దుర్గారావు, గేలం అప్పారావు, గేలం సత్యనారాయణ, కుక్కల శ్రీను, కల్లేపల్లి తాతారావు, దుర్గారావు, సాయి, నాగమణి , పైడికొండల సుబ్బారావు, కల్లేపల్లి వీరపండు, శివరాం, వెంకటేశ్వరరావు వైసీపీ నాయకులు పాల్గొన్నారు

అవకాశమిస్తే .. అభివృద్ధి చేసి చూపిస్తాం...

విశాలాంధ్ర - సీతానగరం: అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం అని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాసేన నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. మండలంలో సీతానగరం గ్రామంలో ఆదివారం కూటమి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఓటు వేసి గెలిపించాలని బత్తుల వెంకటలక్ష్మి జనసేన మహా పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఆరు సంక్షేమ పథకాలకు ప్రజలను మంచి స్పందన వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

అభ్యర్థుల ప్రచార ఖర్చులపై నిరంతర నిఘా

ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు నీనా నిగమ్

విశాలాంధ్ర - కాకినాడ : ఎన్నికల ప్రచారానికి వ్యయ పరిమితికి మించి వెచ్చించే అవకాశం ఉన్న ఆయా అభ్యర్థుల ఖర్చులపై నిరంతర నిఘా ఉంచాలని ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి నీనా నిగమ్ ఆయా నోడల్ ఏజెన్సీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ, అలాగే సాధారణ ఎన్నికల సన్నద్ధతపై ఆదివారం కాకినాడ కలెక్టరేట్‌లో నీనా నిగమ్..జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె నివాస్, నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లకు ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నంలో భాగంగా నగదు, బహుమతుల పంపిణీపై సీ-విజిల్ లాంటి అప్లికేషన్ల ద్వారా ఫిర్యాదు దాఖలు చేసేలా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. కాకినాడ జిల్లాలో ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లు, సన్నద్ధత ప్రణాళిక పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థుల సహా రిజిస్టరై, గుర్తింపు పొందని రాజకీయ పార్టీలు, వారి అభ్యర్థుల ప్రచార ఖర్చుల నమోదుపై కూడా అవగాహన కలిగి ఉండాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. బ్యాంకుల నుంచి జరిగే అనుమానాస్పద నగదు లావాదేవీలు, ముఖ్యంగా ఐదు లక్షలకు మించిన నగదు డిపాజిట్లపై, మద్యం షాపులకు వెళ్ళే సరకు రవాణాపై నిరం తర నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో రాజకీయ పార్టీ లు, అభ్యర్థుల ఖర్చుల పర్యవేక్షణ, అలాగే ఎన్నికల ప్రచారాన్ని తనిఖీ చేయడానికి ఇప్పటికే ప్రత్యేక బృందాలు.. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న తీరును వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ అడిగి తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ జె నివాస్, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి, డీఆర్వో దా డి తిప్పే నాయక్, ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు నీనా నిగమ్‌కు పూల బొకేలు అందజేసి, స్వాగతం పలికారు.ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, జిల్లా ఎన్నికల నియంత్రణ కేంద్రం (కం ట్రోల్ రూమ్), రాజకీయ ప్రచారానికి సంబంధించిన అనుమతుల వివరాలు, జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక కార్యకలాపాలు, ఎన్నికల సంబంధిత ఇతర అంశాలపై వివరించారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ జిల్లాలో ఎన్నికల కోసం చేసిన భద్రత ఏర్పాట్లను, చెక్ పోస్ట్ వద్ద తనిఖీ అంశాలను ఆమెకు వివరించారు. యానాం సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్, ఇప్పటి వరకూ సీజ్ చేసిన వాటి వివరాలు, నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల గురించి వివరించారు. అనంతరం కలెక్టరేట్ స్పందన హాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్‌ను ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు నీనా నిగమ్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, డీఆర్వో, డీఎఫ్ఓ ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె నివాస్ ఆయా విభాగాల వారీగా నిర్వహిస్తున్న విధులను ఎన్నికల పరిశీలకురాలకు వివరించారు. సమావేశంలో డీఎఫ్ఓ ఎస్ భరణి, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, డీపీవో కె భారతి, సౌజన్య, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ సుమతి, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ శ్రీలత, సీపీవో పీ త్రినాథ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రసాద్, జిల్లా ఆడిట్ అధికారి వై సురేష్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి నాగార్జున, కాకినాడ పట్టణ నియోజ కవర్గ రిటర్నింగ్ అధికారి వెంకట్రావు, కాకినాడ రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఈట్ల కిషోర్, పెద్దాపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే సీతారామారావు, ప్రత్తిపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, జగ్గంపేట నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, తుని నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి, జిల్లా ఖజానా, ఆదాయపు పన్ను శాఖాధి కారులు, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు.

పవన్ ఆరోపణలు శోచనీయం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : తనపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిరాధార ఆరోపణలు చేయడం ఒక అభిమానిగా తనకు చాలా బాధ కల్గించిందని వైసీపీ యువజన విభాగం నాయకుడు జక్కంపూడి గణేష్ ఆవేదన చెందారు. గాడాలలో మూడు బిల్డింగ్స్ లో బెట్టింగ్ రాకెట్లు నడుపుతున్నట్లు పవన్ కళ్యాణ్ ఆరోపించడం శోచనీయమన్నారు. కోరుకొండలో శనివారం రాత్రి జరిగిన వారాహి సభలో పవన్ కళ్యాణ్ చేసిన విమర్శలపై గణేష్ స్పందిస్తూ స్థానిక తాడితోట సంహిత కన్వెన్షన్ హాలులో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. బ్లేడ్ బ్యాచ్ ,గంజాయి బ్యాచ్‌లు నడుపుతున్నట్లు పదే పదే విమర్శలు చేస్తున్నారని, చివరకు ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివేసి పవన్ కళ్యాణ్ కూడా ఇదేరకమైన విమర్శలు చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి జక్కంపూడి రామమోహనరావు ఒక సమున్నత ఆశయంతో రాజకీయాలు నడిపారని, ఆ ఆశయాలను కొన సాగించడానికి తాము రాజకీయాల్లోకి ప్రవేశించి, ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్నామని, ఆస్తులు కూడబెట్టుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని గణేష్ స్పష్టంచేశారు. జనసేనలో తిరుగుతూ తమపై లేనిపోని అభాండాలు మోపుతున్నవారిని వదిలిపెట్టేది లేదన్నారు.

రాజమండ్రిని విశ్వనగరంగా తీర్చిదిద్దుతా

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: దక్షిణ కాశీగా వినుతికెక్కిన పవిత్ర రాజమండ్రిని 'విశ్వ నగరం'గా తీర్చిదిద్దాలన్నదే తన సంకల్పమని, ఆ దిశగా అడుగులు వేస్తున్న తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించమని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్‌రామ్ అభ్యర్థించారు. నగరంలోని 41వ వార్డు కోటి లింగాల పేట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి 'గడప గడపకూ..' కార్యక్రమాన్ని వైసీపీ శ్రేణులు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని వీధి వీధికీ, ఇంటింటికీ వెళ్ళి జగనన్న సంక్షేమ పాలన ఎలా ఉందని ప్రశ్నించారు. అన్నీ సక్రమంగా అందుతున్నాయని, జగనన్న పాలన అద్భుతంగా ఉందని ఎంపీకి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఇంతటి చక్కని పాలన లేదన్నారు. సంక్షేమ పథకాలు ఎక్కడా నిలిపివేయకుండా ఒక నిర్దిష్టమైన విధానంలో లబ్ధిదారులకు అందించే తీరుపట్ల ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నాయి అన్నారు. దేశానికే రోల్ మోడల్‌గా ఏపీలోని వైసీపీ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని కొన్ని సర్వే సంస్థలు కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు అందజేశాయని చెప్పారు. ప్రతిపక్షాలు కడుపుమంటతో విషం చిమ్ముతున్నాయి అన్నారు. ఇటువంటి తాటాకు చప్పుళ్ళకు బెదిరేది లేదు అన్నారు. సంపద సృష్టించడం తెలుసు, ఆ సంపదను ప్రజలకు ఎలా అందజేయాలో తెలుసన్నారు. చంద్రబాబుకు సంపద సృష్టించడం తెలియదని, అడ్డంగా దోచుకోవడం మాత్రం తెలుసన్నారు. రాజమండ్రి ఎమ్మెల్యేగా తనను, రాజమండ్రి లోక్‌సభ స్థానం నుండి పోటీ చేస్తున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా ఎంపీ భరత్ ప్రజలను అభ్యర్థించారు.

దాట్ల సుబ్బరాజుకి బీ ఫారం అందజేత

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థిగా తనను మూడోసారి ఆశీర్వదించి బీఫారం అందించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు ఉమ్మడి కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ముమ్మిడివరం నుంచి దాట్ల సుబ్బరాజు టీడీపీ అభ్యర్థిగా పోటీచేయడం ఇది మూడోసారి కాగా 2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడిగా అభ్యర్థిగా పోటీచేస్తున్న నేపథ్యంలో సీట్లు సర్దుబాటులో ఎంతటి ఇబ్బందులున్నా కూడా సుబ్బరాజుపై అపారమైన నమ్మకంతో మూడోసారి టిక్కెట్టు ఇచ్చారని తనపై ఉంచిన నమ్మకానికి చంద్రబాబుకు, టీడీపీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన అభ్యర్థిత్వానికి అన్నివిధాలుగా సంపూర్ణ మద్దతు తెలిపిన ముమ్మిడివరం నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

హామీలన్నీ పూర్తిస్థాయిలో అమలు

విశాలాంధ్ర - అనపర్తి : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం రంగంపేట మండలం వడిసలేరులో ఎమ్మెల్యే సత్తి గడ పగడపకు వెళ్లి ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభి వృద్ధి పథకాలను ఓటర్లకు ఎమ్మెల్యే వివరించారు. పలువురు మహిళలు, వృద్ధులు ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డిని ఆప్యాయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అభ్యర్థి ఒక్కరే.. గుర్తే మారింది

అనపర్తిలో విచిత్ర రాజకీయం

విశాలాంధ్ర - అనపర్తి : ఇంతకు ముందు విశాలాంధ్రలో వార్తలు వెలువడిన విధంగానే అనపర్తి ఎన్ డి ఏ కూటమిలో అభ్యర్థి విషయం పై విచిత్ర పరిస్థితి నెలకొంది.ముందుగా టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేరు ప్రకటించడం తదనంతరం బిజెపితో పొత్తు ఖరారు కావడంతో బిజెపికి సీటు కేటాయించడం అభ్యర్థిగా మాజీ సైనికుడు ఎం ఎస్ ఆర్ కె రాజును ప్రకటించడం ఇద్దరు ఎవరికి వారే ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇంతలో అనేక మలుపులు తిరిగిన కూటమి అభ్యర్థి పై చివరికి ఎవరు కొనసాగుతారో అని అందరూ ఆసక్తిగా చర్చించుకోవడం జరిగింది. ఇదంతా ఒక ఎత్తైతే చివరికి నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని బిజెపిలోకి వెళ్ళమని స్వయంగా చంద్రబాబు ఆదేశించడం, పార్టీలో చేరి కమలం గుర్తుపై పోటీ చేయమనడం, బిజెపి నేతలు కూడా పార్టీలోకి ఆహ్వానించడం, ఇప్పుడు అనపర్తి రాజకీయం మరింత ఆసక్తి కలిగిస్తుంది. దీనికి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చంద్రబాబు ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తానని చెప్పడం బిజెపి తరపున పోటీకి సిద్ధమవ్వతుండటంతో నియోజకవర్గంలో ఆశ్చర్యకరమైన, విచిత్ర పరిస్థితి నెలకొంది. చివరికి అభ్యర్థి ఒకరే పార్టీ వేరు కావడం విశేషం. అయితే తెలుగు దేశం పార్టీ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు నియోజకవర్గంలో నల్లమిల్లి కుటుంబమే పోటీ చేస్తుండటంతో అదే నల్లమిల్లి కుటుంబం మొదటి సారి బిజెపి తరపున అధిష్టానం ఆదేశంతో పోటీ చేయడంతో తొలిసారి అనపర్తి లో సైకిల్ లేకుండా పోతుందంటూ పార్టీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

బహుజన సమాజ్ పార్టీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - పెరవలి : మండలంలోని పలు గ్రామాలలో బహుజన సమాజ్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఈకార్యక్రమంలో బీఎస్పీ నిడదవోలు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చిత్రసేను మల్లేశ్వరం, ఖండవల్లి గ్రామంలో పర్యటించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో అధికార ప్రతిపక్ష పార్టీలు తాము అధికారం లోకి రావడం కోసం ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తు న్నారని అన్నారు. ఏదో నోటికి వచ్చిన హామీలు ఇచ్చి ఓట్లు వేయించు కోవడం ధ్యేయంగా రాజకీయ పార్టీలు పనిచేస్తున్నాయని అన్నారు. బీఎస్పీ అందుకే ఎటువంటి మ్యానిఫెస్టోలు విడుదల చేయదని, తక్కువ మాట్లాడి, ఎక్కువ పనులు చేయడం బీఎస్పీ విధానమని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయడమే బీఎస్పీ పాలసీ అని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బీ ఫారం అందుకున్న అరిగెల

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు రాలు అరిగెలఅరుణ్ కుమారి పీసీసీ అధ్యక్షు రాలు షర్మిల చేతుల మీదుగా పార్టీ బీఫారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆధ్వర్యంలో మాజీ పీసీసీ అధ్యక్షులు రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి గిడుగురుద్రరాజుల నేతృత్వంలో తాను పోటీలో నిలబడటం తన అదృష్టంగా భావిస్తున్నాను. కొవ్వూరు నియోజ కవర్గం నుంచి మెజార్టీతో గెలిచి రావాల్సిందిగా షర్మిల ఆశీర్వదించారని పేర్కొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎస్పీ పరిశీలన

విశాలాంధ్ర - గండేపల్లి : ప్రతి ఒక్కరూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రజలకు సూచించారు. కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ మే 13న జరగబోవు జనరల్ ఎలక్షన్ దృష్ట్యా గండేపల్లి మండలంలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆదివారం పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రజలతో ఇంట్రాక్ట్ అయ్యి జరగబోవు ఎలక్షన్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అక్కడ ఉన్న ప్రజలకు తగు సూచనలు ఇచ్చారు. ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పాటు కాకినాడ జిల్లా ఏఆర్ ఎడిషన్ ఎస్పీ సత్యనారాయణ, పెద్దాపురం ఎస్డిపిఓ లతాకుమారి, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, గండేపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్ఐ రామకృష్ణ పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

సుబ్బరాజు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడలో ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు లంకలపల్లి సాయి శ్రీనివాస్ అధ్యక్షతన సుబ్బరాజు సన్మాన కార్యక్రమం ఆదివారం జరిగింది, 41 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘ సేవలందించి ఎన్నో వేల మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఎన్నో ఉత్తమ పురస్కారాలు అందుకున్న పచ్చ మట్ల సుబ్బరాజు మంచి ఉపాధ్యాయుడని, కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ కొనియాడారు, ఈ సమావేశంలో ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు లంకలపల్లి సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్టియు సంఘానికి ఆయన చేసిన సేవలు, ఉపాధ్యాయుల సమస్యల మీద ఆయన పోరాట పటిమను మను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్, ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘు వర్మ, మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు, సుబ్బారెడ్డి, ఎస్టియు కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోర్త శ్రీనివాస్, కుసుమంచి కాశీ విశ్వనాథ్, దానియల్ బాబు, ఎస్ఎస్ పల్లంరాజు, లక్ష్మణ్, ఎన్ శివప్రసాద్, పివి సత్యనారాయణ రాజు, శేసెట్టి సత్యనారాయణ, యుటిఎఫ్ నాయకులు తోటకూర చక్రవర్తి, ప్రభాకర వర్మ, పిఆర్‌టియు నాయకులు చింతాడ ప్రదీప్ కుమార్, టివిఎస్ తిలక్ బాబు, సిపిఎస్ రాష్ట్ర నాయకులు మొండి రవి, ఎస్టియు బాగా జిల్లా మండలం ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అమలాపురం వైసీపీ అభ్యర్థిగా తెరపైకి డిఎంఆర్ శేఖర్

వరప్రసాద్ వెనుకబాటుతో తప్పని మార్పు
హరీష్ దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్లాన్

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం వైకాపా ఎంపీ అభ్యర్థిగా జనసేన మాజీ నేత రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.సమక్షంలో వైకాపాలో చేరిన డిఎంఆర్ శేఖర్‌ని ఎంపిక చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే దీనికి సంబంధించిన మార్పు ప్రక్రియకు వైకాపా అధినేత జగ న్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టినట్లు సమాచారం. అమలాపురం వైకాపా ఎంపీ అభ్యర్థిగా రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్‌ను జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారు. అయితే టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి గంటి హరీష్ బాలయోగికి ఆయన ఏ స్థాయిలోనూ పోటీ ఇవ్వలేకపోవటం వల్ల అసెంబ్లీ అభ్యర్థులకు కూడా రాపాక పెద్ద అడ్డంకిగా మారడంతో చాలా అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు తమ పరిస్థితి ఏమిటాని మధనపడిపోతున్నారు. దివంగత లోక్ సభాపతి జీఎంసి బాలయోగి తనయుడు హరీష్‌కు బాలయోగి సానుభూతి వెల్లువలా తాకుతుండటంతో రాపాక స్థానంలో డిఎంఆర్ శేఖర్‌ను ఎంపిక చేసి లక్షల మెజారిటీ తేడాతో ఓడిపోవటంకన్నా తక్కువ తేడాతో అయినా బయటపెట్టాలని అధిష్టానం ఆలోచన చేస్తూ డిఎంఆర్ శేఖర్‌ని రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. డిఎంఆర్ శేఖర్ చేరిక సందర్భంగా మీ సేవాల్ని పార్టీ వినియోగించుకుంటుంది సిద్ధంగా ఉండాలని వైకాపా అధినేత ఆదేశించిన విషయం విదితమే. అమలాపురం ఎంపీ బరిలోకి దించేందుకే డిఎంఆర్‌ను అలా అన్నారని వైకాపా శ్రేణులు అంటున్నాయి. నేడో రేపో డిఎంఆర్ శేఖర్ పేరు అధికా రికంగా తెరమీదకి వస్తుందని చెబుతున్నారు. కొద్దిరోజులుగా రాపాక కార్యకలాపాలు కూడా స్తబ్దతగా ఉండటం దీనికి ఊతమిస్తోంది. ఈ ఎన్నికల్లో లక్షల్లో రానున్న హరీష్ బాలయోగి మెజారిటీని డిఎంఆర్ శేఖర్‌ని అభ్యర్థిగా చేయటం ద్వారా గణనీయంగా తగ్గించాలని వైకాపా అధినేత ఆలోచనగా కన్పిస్తోంది.

జంపింగ్ నేతలతో కొత్త చిక్కులు

విశాలాంధ్ర - సీతానగరం, రాజానగరం : నియోజకవర్గంలో కొంతమంది నాయకులు నిన్న ఒక పార్టీ,నేడు మరో పార్టీ,రేపు ఏ పార్టీలో వుంటారో తెలియని వైనం. వ్యక్తిగత ప్రయోజనాల కోసమా,ప్రజా సేవ కోసమా తెలియదు కానీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నియోజకవర్గంలోని రాజానగరం, సీతానగరం,కోరుకొండ మండలాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ,వైసిపి పార్టీలలో భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ కొత్తగా చేరిన వారు ఒక్క రోజులోనే ఒక పార్టీ నుండి వేరే పార్టీకి మారుతూ పార్టీల అంచనాలను తలకిందులు చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చేరికలతో ఏ పార్టీకి లాభం చేకూరుతాయో,ఏ పార్టీకి నష్టం వాటిల్లితుందో తెలియని అయోమయంలో పార్టీ నేతలు ఉన్నారు. ఇప్పటివరకు ప్రత్యర్థి పార్టీలాల్లో తిరుగుతూ తమ తమ పార్టీ అధ్యక్షులను, నాయకుల ను తిట్టిన వారికి తమ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడంతో ఆయా పార్టీ సీనియర్ నాయకులు బయట పడక పోయిన అంతర్లీనంగా మదనపడుతున్నారు. ఈ పరిణామాలు ఎటు దారితీస్తాయో అంటూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. కానీ ప్రజలు మాత్రం నిశితంగా జరుగుతున్న పరిణామాలు అన్ని గమనిస్తూ ఏ పార్టీ అయితే ప్రజలకు మంచి చేస్తుందో ఆ పార్టీకి ఓటు వేయాలని దృఢ సంకల్పంతో ఉన్నట్టు తెలుస్తుంది.

గ్రామ పంచాయితీ కార్యాలయం - కలవచర్ల

ఆలమూరు మండలం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండర్ నోటీసు

తేది: 20-04-2024

ఆలమూరు మండలం, **కలవచర్ల గ్రామ పంచాయితీకి** గాను ఈ దిగువ తెల్పిన వివరములకు గాను దిగువ సంతకములు చేయబడిన వారిచే గాని, వారిచే అధికారము ఇవ్వబడిన వారిచే గాని గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. **23-04-2024 తేది మంగళవారం** రోజున **మధ్యాహ్నం గం. 1.00** వరకు సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు **మధ్యాహ్నం గం. 03.00 లకు** హాజరైయున్న టెండర్ దార్ల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండరు దార్లు ముందుగా టెండర్ ధరవత్తు చెల్లించి. రశీదు టెండరునకు జత పరిచి టెండర్ దాఖలు చేయవలెను మిగిలిన విషయములు ఆఫీసు పని చేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చు.

వ.సం.	పని వివరములు	ధరావత్తు
1.	2024-25 సం.నకు ప్రజారోగ్య పారిశుధ్య సామాన్లు సరఫరా	రూ.100/-
2.	2024-25 సం.నకు చేతి పంపు సామాన్లు విడిభాగములు, పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ సామాన్లు విడిభాగములు సరఫరా	రూ.100/-
3.	2024-25 సం.నకు వీధీ లైట్లు ఎలక్ట్రికల్ సామాన్లు విడిభాగములు సరఫరా	రూ.100/-
4.	2024-25 సం. రము నుండి 2026-27 సం.నకు పారిశుధ్య సిబ్బంది సేవలు - 1	ఒక్కొక్కరికి రూ.50/-
5.	2024-25 సం.రము నుండి 2026-27. సం.నకు మోటార్ ఆపరేటర్-1 (పి.డబ్లు.స్కీమ్)	రూ.50/-
6.	2024-25 సం.రము నుండి 2026-27 సం.నకు ఫిల్టర్ పాయింట్ మెకానిక్ - 1	రూ.50/-
7.	2024-25 సం.నకు విలేజ్ ఎలక్ట్రిషన్ సేవలు-1	రూ.50/-

షరా :- 1. సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. 2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యత మేరకు చెల్లింపులు జరుపబడును.

పద్ది వెంకన్న, సర్పంచ్
గ్రామ పంచాయతీ, కలవచర్ల

పోబిలిరెడ్డి వేణి, కార్యదర్శి (ఐ.సి)
గ్రామ పంచాయతీ, కలవచర్ల

గ్రామ పంచాయితీ కార్యాలయం - పెదపళ్ళ

ఆలమూరు మండలం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండర్ నోటీసు

తేది: 20-04-2024

ఆలమూరు మండలం, **పెదపళ్ళ గ్రామ పంచాయితీకి** గాను ఈ దిగువ తెల్పిన వివరములకు గాను దిగువ సంతకములు చేయబడిన వారిచే గాని, వారిచే అధికారము ఇవ్వబడిన వారిచే గాని గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. **22-04-2024 తేది సోమవారం** రోజున **మధ్యాహ్నం గం. 1.00** వరకు సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు **మధ్యాహ్నం గం. 03.00 లకు** హాజరైయున్న టెండర్ దార్ల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండరు దార్లు ముందుగా టెండర్ ధరవత్తు చెల్లించి. రశీదు టెండరునకు జత పరిచి టెండర్ దాఖలు చేయవలెను మిగిలిన విషయములు ఆఫీసు పని చేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చు.

వ.సం.	పని వివరములు	ధరావత్తు
1.	2024-25 సం.నకు ప్రజారోగ్య పారిశుధ్య సామాన్లు సరఫరా	రూ.100/-
2.	2024-25 సం.నకు చేతి పంపు సామాన్లు విడిభాగములు, పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ సామాన్లు విడిభాగములు సరఫరా	రూ.100/-
3.	2024-25 సం.నకు వీధీ లైట్లు ఎలక్ట్రికల్ సామాన్లు విడిభాగములు సరఫరా	రూ.100/-
4.	2024-25 సం. రము నుండి 2026-27 సం.నకు పారిశుధ్య సిబ్బంది సేవలు - 5 గురు	ఒక్కొక్కరికి రూ.50/-
5.	2024-25 సం.రము నుండి 2026-27. సం.నకు మోటార్ ఆపరేటర్-1 (పి.డబ్లు.స్కీమ్)	రూ.50/-
6.	2024-25 సం.రము నుండి 2026-27 సం.నకు ఫిల్టర్ పాయింట్ మెకానిక్ - 1	రూ.50/-
7.	2024-25 సం.నకు విలేజ్ ఎలక్ట్రిషన్ సేవలు-1	రూ.50/-
8.	2024-25 సం.రము నుండి 2026-27 సం.నకు ట్రాక్టర్ డ్రైవర్ సేవలు - 1	రూ.50/-

షరా :- 1. సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. 2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యత మేరకు చెల్లింపులు జరుపబడును.

ఏడిద సత్యశ్రీ, సర్పంచ్
గ్రామ పంచాయతీ, పెదపళ్ళ

పోబిలిరెడ్డి వేణి, కార్యదర్శి
గ్రామ పంచాయతీ, పెదపళ్ళ

23న కామినేని నామినేషన్



విశాలాంధ్ర - కైకలూరు : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కైకలూరు ఎన్డిఏ కూటమి కైకలూరు అసెంబ్లీ అభ్యర్థిగా,మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఈనెల 23ననామినేషన్ పత్రాలను,స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ ఆఫీసర్‌కు సమర్పిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థిగా నిలబడుతున్నానని ఈ నెల 23వతేదీన ఉదయం 8 గంటలకల్లా,స్థానిక నియోజక వర్గ పరిధిలోని ఎన్డీఏ కూటమి భాగస్వామి పార్టీలైన బిజెపి,టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున స్థానిక కైకలూరు మండల పరిధిలోని వరాహపట్నం గ్రామానికి చేరుకుని ఆయన ఇంటి వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి నామినేషన్ దాఖలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : టీడీపీ, బిజెపి, జనసేన అభ్యర్థులను గెలిపించాలని బయ్యనగూడెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని మండల టిడిపి అధ్యక్షులు పారేపల్లి నరేష్ స్థానిక జనసేన బిజెపి నాయకులతో కలిసి నిర్వహించారు. కూటమి అభ్యర్థులైన ఏలూరు పార్లమెంట్ సభ్యులు గ పోటీ చేయుచున్న పుట్టా మహేష్ కుమార్‌ని, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిరి బాలరాజును అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మద్దు తేజ, బీజేపీ నాయకులు బాల నరేష్, టిడిపి నాయకులు తోట దుర్గాప్రసాద్, పారేపల్లి శ్రీను,ఎంపీటీసీ , వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

సారధిని గెలిపించడమే చంద్రబాబుకు నిజమైన కానుక

విశాలాంధ్ర-చాట్రాయి: నూజివీడులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొలుసు పార్థసారథిని గెలిపించి తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబుకు పుట్టినరోజు కానుకగా ఇద్దామని తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 74వ పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో సూరం పాలెం ఎన్టీఆర్ విగ్రహం వద్ద, బలహీన వర్గాల నివాస ప్రాంతమయిన కురుమ బజారులోను చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మోరంపూడి మాట్లాడుతూనూజివీడు నియోజకవర్గంలో కొలుసు పార్థసారథి ని ఎంఎల్ఏ గా గెలిపించి చంద్రబాబుకి కానుకగా ఇచ్చి నూజివీడు లో సరికొత్త చరిత్ర సృష్టిద్దామని ఆయన పిలుపునిచ్చారు.గ్రామపార్టీ అధ్యక్షులు చీదిరాల మారేశ్వర రావు, టిడిపి నాయకులు ములగలపాటి శ్రీనివాసరావు, పరసా శ్రీనివాస రావు, జక్కంపూడి ప్రదీప్ కుమార్, నరసింహారావు పాలెం మాజీ సర్పంచ్ గార్లపాటి మారేష్, గవర వేంకటేశ్వరరావు, కంచు శ్రీనివాసరావు, గిరి, తదితరులు పాల్గొన్నారు.

శివపురంలో రాములోరి ఊరేగింపు

విశాలాంధ్ర-చింతలపూడి: శివపురంలో ఉత్సాహపూరిత వాతావరణంలో రాములోరి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రా,తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లోని చింతలపూడి మండలం శివపురం గ్రామంలో సుమారు గడచిన 90 ఏళ్ల క్రితం కీర్తిశేషులు మేడా నర్సయ్య వారి కుమారులు మేడ రత్తయ్య మేడా పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్మించిన పురాతన ఆలయ స్థానంలో నూతన ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రతిష్టామహోత్సవ కార్యక్రమం ప్రారంభమైంది. ఆదివారం ఉదయం సాంప్రదాయ బద్దంగా తోరణాలు కట్టి రాములోరి విగ్రహాలను ఊరేగించారు.ఆలయ సాంప్రదాయ ధర్మకర్త మేడా ప్రభాకర్ శివపురం గ్రామ సర్పంచ్ నరుకుళ్ళ హరిణి రవీంద్ర, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు గుత్తా వేంకటేశ్వరరావు, శివపురం ఎంపిటిసి చీకటి రాజేంద్ర కపూర్, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

బూత్ స్థాయి నుంచి కూటమి విజయానికి కృషి చేయాలి

విశాలాంధ్ర -భీమవరం: రానున్న ఎన్నికల్లో కూటమి విజయం సాధించడానికి బూత్ స్థాయిలో మూడు పార్టీలు సమన్వయంగా వెళితే విజయం ఖాయమని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాత వెంకట సత్యనారాయణ సూచించారు. నరసాపురం పార్లమెంటు బిజెపి ఎన్నికల కార్యాలయంలో ఆదివారం భీమవరం అసెంబ్లీలో ఉమ్మడి పార్టీ నాయకుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాక మాట్లాడుతూ బీజేపీ-టిడిపి కూటమి కట్టినపుడల్లా విజయం సాధిస్తున్నామని,ఈసారి మూడుపార్టీల కూటమి పోటీచేస్తున్నందున సమన్వయంతో ముందుకు వెళ్ళాలని కోరారు. 1999, 2014 ఎన్నికల్లో సమన్వయంతో పోటీచేసినపుడు విజయం సాధించామని పాకా గుర్తుచేశారు. ప్రతి బూత్‌లో 30 మంది సభ్యులు తగ్గకుండా సమన్వయంగా కాపుకాయాలన్నారు. బూత్‌లో 1000 మంది ఓటర్లుంటారు కాబట్టి ఏయింట్లో ఎవరికి ఓటు వేసారో సంపూర్ణ అవగాహన కలిగేలా పట్టువుండాలన్నారు. టీడిపి రాష్ట్రకార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సాపురం పార్లమెంటుకు వైసిపీ అభ్యర్థిగా శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన గూడూరి ఉమాబాలకు సీటిచ్చి ఆ సామాజిక వర్గం ఓట్లపై కన్నేసిందని మనమందరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బీజేపీ జిల్లాకార్యదర్శి కోమటి రవికుమార్ మాట్లాడుతూ ఈనెల 23న శ్రీనివాసవర్మ నామినేషన్ వేస్తున్నందున జనసమీకరణ పెద్దఎత్తున జరగాలని, 20 వేల మందితో నామినేషన్ వేయాడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. తెలుగు మహిళ కార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ భీమవరం అసెంబ్లీలో సైకిల్ గుర్తు ఉండదని, గాజుగ్లాసు, కమలం గుర్తులను బాగా ప్రచారంలోకి తేవాలన్నారు. ఓటర్లకు డబ్బు ఇతర ప్రలోభాలతో ఎరవేస్తారని వాటిని అడ్డుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్రమణ్యంరాజు, కౌరు పృద్వీశంకర్, మాదాసు కనకదుర్గ, బిజెపి నాయకులు లీలా కృష్ణ, కాయిత సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర - కైకలూరు : గ్రామాలు దేశానికి పట్టు కొమ్మలు అని గ్రామాల అభివృద్ధి ఒక్క కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యపడుతుందని బొడ్డు నోబుల్ అన్నారు. గుమ్మళ్ళపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ మాట్లాడుతూ ప్రథమంగా గ్రామంలో మంచినీటి సమస్య ఉన్నదని, రహదారి సరిగా లేదని వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ సమస్యలు గెలిచిన అతి తక్కువ సమయంలోనే నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి మహాలక్షముడు,కయ్యే పండు,కమతం బాలరాజు,చేబ్రోలు మాణిక్యాలరావు,కడితల మోషే,కాటిక కుమార్,యాళ్ళ లాజర్,వాసుకూరి వెంకటేశ్వరరావు,గ్రామ పెద్దలు, గ్రామస్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

చెల్లింపు వార్తలపై నిబంధనలను గమనించాలి

విశాలాంధ్ర-ఏలూరు: ఎన్నికల సమయంలో చెల్లింపు వార్తలపై జర్నలిస్టిక్ ప్రవర్తన నిబంధనలను పాటించాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రింట్ మీడియాకు చేసిన సూచనలను ఆదివారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ విడుదల చేశారు.ఏదైనా మీడియాలో (ప్రింట్ , ఎలక్ట్రానిక్) కనిపించే ఏదైనా వార్త నగదు లేదా వస్తువు విశ్లేషణ పరిగణనలోకి తీసుకుంటే" దానిని చెల్లింపు వార్తలను అని నిర్ధారించవచ్చు. కాబట్టి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎన్నికల సమయంలో పెయిడ్ న్యూస్ పబ్లికేషన్‌లకు దూరంగా ఉండటానికి ప్రింట్ మీడియాకు పలు మార్గదర్శకాలను రూపొందించింది. అభ్యర్థి ఇచ్చిన ప్రకటనలను వార్తాపత్రిక తప్పుగా అర్థం చేసుకోవడం గాని లేదా తప్పుగా కోట్ చేయడం కానీ చేయకూడదు. సంపాదకీయంలో కోట్ చేసిన ప్రకటనలు వాటి ద్వారా తెలియజేయ దానికి ప్రయత్నిస్తున్న దాని యొక్క నిజమైన స్ఫూర్తిని ప్రదర్శించాలి. కుల ప్రాతిపదికన ఓటర్ల పేర్లను మరియు ఒక రాజకీయ పార్టీ అభ్యర్థి మద్దతుదారుల పేర్లను ఎక్కువగా సూచించే వార్తల కాలమ్‌లు, అటువంటి వార్తలను ప్రదర్శించే విధానం చెల్లింపు వార్తగా నిర్ధారిస్తాయి. ఇలాంటి కంటెంట్‌తో పోటీ వార్తా పత్రికలో ప్రచురించబడిన రాజకీయ వార్తలు, అటువంటి నివేదికలను చెల్లింపు వార్తలని గట్టిగా సూచిస్తున్నాయి. ఎన్నికల రోజులలో రెండు వార్తాపత్రికలు ఒకే వార్తను యధాతథంగా ప్రచురిం చడం వల్ల అటువంటి వార్తలను పరిశీలన కోసం ప్రచురించినట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఒక పార్టీకి చెందిన అభ్యర్థికి అనుకూలంగా వార్తా అంశం లేదా ఫోటోగ్రాఫ్ ప్రదర్శించే విధానం అలాగే ఫలానా పార్టీకి అనుకూలంగా ఓటు వేయమని విజ్ఞప్తి చేయడం కూడా చెల్లింపు వార్తలను సూచిస్తుంది. ఎన్నికలలో ఇంకా నామినేషన్ దాఖలు చేయని అభ్యర్థి విజయాన్ని అంచనా వేయడం పెయిడ్ న్యూస్‌ని సూచిస్తుంది. సంబంధిత వార్తాపత్రికలు ధృవీకరణ లేకుండా ఏ రాజకీయ పార్టీ విజయాన్ని అంచనా వేసే వార్తల సర్వేను ప్రచురించకూడదు.ఎన్నికల సమయంలో పోటీ చేసే అభ్యర్థిని అన్ని సద్గుణాలతో ప్రదర్శించి ఓటర్లను ప్రభావితం చేసే దానిని పెయిడ్ న్యూస్ లేదా చెల్లింపు వార్త అని అంటారని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పేర్కొంది.ఒక అభ్యర్థికి ప్రతికూలమైన అంశం, అదే సమయంలో ఇతర రాజకీయ పార్టీల అభ్యర్థి యొక్క సానుకూల అంశం ఎటువంటి ఆధారం లేకుండా ప్రచురిస్తే అది చెల్లింపు వార్త అని స్పష్టంగా తెలుపుతుంది. ఎన్నికలపై వార్తలను కవర్ చేస్తున్నపుడు, వార్తాపత్రికలు అభ్యర్థుల నివేదిక/ ఇంటర్వ్యూలను ప్రచురించడంలో సమతూలత ఉండేలా చూసు కోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షరతులకు లోబడి, అభ్యర్థులు లేదా పార్టీల అవకాశాలను నిజాయితీగా అంచనా వేయడానికి వార్తాపత్రికలు స్వేచ్ఛగా ఉంటాయి, దాని ప్రచురణ స్థాపించబడనంత కాలం చెల్లింపు వార్తగా ఉండదు. అటువంటి ప్రచురణ కోసం పరిశీలన ఆమోదించబడింది. చలనచిత్ర తారలు హాజరైన ప్రచార సమావేశానికి సంబంధించిన వార్తా నివేదికలు చెల్లింపు వార్తగా పేర్కొనబడదు. రాబోయే ఎన్నికల సమయంలో పాటించాల్సిన చెల్లింపు వార్తలపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యొక్క పై నిబంధనలను గమనించాలని ప్రింట్ మీడియాకు సూచించబడింది.

ఓటు అడిగే హక్కు వైసీపీకి మాత్రమే ఉంది

విశాలాంధ్ర-వీరవాసరం: ప్రజల్లోకి వెళ్లి ఓటు అడిగే హక్కు కేవలం వైసీపీకి మాత్రమే ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం తులసి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన మండల స్థాయి పార్టీ శ్రేణుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని కూడా ఈ 58 నెలల కాలంలో 99 శాతంకు పైగా అమలు చేశారన్నారు. ఎన్నికలలో ఇవ్వని హామీలను కూడా ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి ఓటు అడిగితే వారు ఖచ్చితంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి రెండు బటన్లు నొక్కడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన వెల్లడించారు. 2014లో చంద్రబాబు 600 కు పైగానే హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారు కాబట్టే తెలుగుదేశం పార్టీకి 2019లో రాష్ట్ర ప్రజలు 23 సీట్లతో తగిన బుద్ధి చెప్పారన్నారు. కానీ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన నేపథ్యంలో కచ్చితంగా రాష్ట్రంలో 175 సీట్లకు గాను 175 సీట్లను గెలుచుకుంటామని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మండల పార్టీ కన్వీనర్ కడలి ధర్మారావు, కామన నాగేశ్వరరావు, గ్రంధి సాగర్, పోలిశెట్టి దాసు, నేతల జ్ఞాన సుందర రాజు, గూడూరి ఓంకార్, నాగరాజు శ్రీనివాసరాజు, మానుకొండ ప్రదీప్, బొల్లంపల్లి శ్రీనివాస చౌదరి, గొలగాని సత్యనారాయణ, చవ్వాకుల సత్యనారాయణ, బోగిరెడ్డి శ్రీను తదితర నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పెనుమదంలో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర- పోడూరు: పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి గుడాల గోపి తనయుడు గుడాల సాయి బాలాజీ మండలంలోని పెనుమదంలో ఆదివారం పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం జరిపారు. అసెంబ్లీ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న తన తండ్రి గుడాల గోపి ని గెలిపించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగటానికి వైసీపీ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో పోడూరు మండల కన్వీనర్ పితాని సత్యనారాయణ, ఎంపీపీ సబ్బితి సుమంగళి, గ్రామ కమిటీ అధ్యక్షులు గెద్దాడ ఏసుబాబు, సొసైటీ చైర్మన్ కొ్రపాటి వీరస్వామి, బాబి, అల్లు మురళి, పాతంశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత చంద్రబాబు

విశాలాంధ్ర-తణుకు: పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు వావిలాల వెంకట రమేష్ సరళా దేవి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.స్థానిక బొమ్మల వీధి నందు చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా రెండు కుట్టు మిషన్లు, సైకిల్ లను పేద మహిళలకు వీవర్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వావిలాల సరళాదేవి పంపిణీ చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సరళాదేవి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడిన వ్యక్తి అని కొనియాడారు. ఆమె వెంట 24 వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు బోడపాటి నాగేశ్వరరావు,అంబటి సత్యనారాయణ,మారుతి వెంకటేశ్వరరావు,పిల్లా లింగమూర్తి,వావిలాల ప్రసన్న,మాసాబత్తుల నాగమణి,కె. గంగాభవాని, వి. కృష్ణకుమారి,విజయలక్ష్మి, జయశ్రీ, వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.

వైసీపీని సాగనంపడానికి ప్రజలు సిద్ధం

విశాలాంధ్ర-మండవల్లి: రాష్ట్రంలో నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుడివాడ చిట్టిబాబు, సజ్జ బాబి ఆదివారం మండవల్లిలో ఎన్. డి.ఎ. కూటమి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పాలనలో ఆగి పోయిన అభివృద్ధి పనులన్నింటిని ఎన్.డి.ఎ కూటమి అధికారంలోకి వచ్చాక పూర్తి చేస్తామని కామినేని హామీ ఇచ్చారు.

ఒక్కసారి ఛాన్స్ అంటే నమ్మి మోసపోయామని, అప్పులు తెచ్చి రాష్ట్రాని జగన్ సర్వనాశనం చేశారన్నారు. పోలవరం నిర్మాణం ఊసే లేదని, రాష్ట్రానికి రాజధానే లేదని ఎద్దేవా చేశారు. మన పిల్లలకి ఉద్యోగఅవకాశాలు లేని అన్నారు. సొంత చెల్లికి న్యాయ్యం చేయలేని వాడు మనకు ఏమి న్యాయం చేస్తాడని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: స్థానిక 4వ వార్డు ఇందిరానగర్ కాలనీలో శ్రీశ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం చిప్పాడ వెంకన్న ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి సీనియర్ నాయకులు బత్తిన చిన్న, జెట్టి ఆదిత్య విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బత్తిన చిన్న, జెట్టి ఆదిత్య మాట్లాడుతూ వేసవికాలం ప్రయాణికులకు దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని చేయాలని సూచించారు. అనంతరం ప్రయాణీకులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పల్లా వెంకటరమణ, గెద్దాడ శ్రీను, గగ్గల కిరణ్ కుమార్, వీరవల్లి సోమేశ్వరరావు, కొండా బత్తుల నరేంద్ర, కొండా బత్తుల రమేష్, కోన పాము అయ్యన్న, కుసుమే నాని కుర్రు ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-బుట్టాయగూడెం: ఈ విద్యా సంవత్సరంలో ఐ.టి.డి.ఎ.. పరిధిలోని గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 240 విద్యార్థులు హాజరు కాగా వారిలో 209 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఉత్తీర్ణత శాతం 87.08శాతం సాధించిన విద్యార్థులందరిని, అధ్యాపకులను ఐ.టి.డి.ఎ., ప్రాజెక్ట్ ఆఫీసర్ యం.సూర్య తేజ అభినందించారు. ఐ.టి.డి.ఎ., కె.ఆ.పురం నందు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 800కు పైబడి అత్యున్నత మార్కులు సాధించిన 11మంది విద్యార్థులతో, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 400కు పైబడి అత్యున్నత మార్కులు సాధించిన 9 మంది విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారు సాధించిన ప్రగతిని గుర్తి చేస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆయన అభినందించారు. విద్యార్థులందరికి వారు తదుపరి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక పై దిశ నిర్దేశం చేస్తూ వారు ఏ విధమైన కోర్స్ తీసుకోవాలి, ఏ విధముగా ప్రిపేర్ అవ్వాలి తదితర విషయాలపై సూచనలు ఇచ్చారు. వీరు భవిషత్తులో మంచి కాలేజిలో విద్యను అభ్యసించి అతున్నత శిఖరాలను అవరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ (గిరిజన సంక్షేమం), కె.ఆ.పురం, గురుకులం సూపరింటెండెంట్ , గురుకుల కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.



దెందులూరులో వైసీపీకి భారీ షాక్

విశాలాంధ్ర-పెదవేగి: ఎన్నికల వేళ దెందులూరులో వైసీపీ నుండి టిడిపిలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి.దెందులూరులో ఆదివారం ఉదయం వందలాది మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు వైసిపిని వీడి చింతమనేని నాయకత్వంలో టిడిపిలో చేరారు. ఏలూరు రూరల్ మండలంకి చెందిన వైసిపి నాయకుడు, మాదెపల్లి - 2 ఎంపీటీసీ తన అనుచరులతో సహా వైసిపిని వీడి టిడిపిలో చేరారు. దుగ్గిరాలలో జరిగిన కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నంబూరి నాగరాజు, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జీ నేతల రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొ్రపాటి రఘు సహా పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

37,067 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి వెల్లడి

విశాలాంధ్ర-ఏలూరు:ఏలూరు జిల్లాలో నేటి వరకు 3,117 మంది రైతుల వద్ద నుండి 80.76 కోట్ల రూపాయల విలువైన 37,067 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ళు ప్రక్రియ ప్రారంభించబడి ఇప్పటి వరకు 7,517 మంది రైతులకు చెందిన 67,273 మెట్రిక్ టన్నుల ధాన్యంను నమోదు చేసుకొనగా గ్రామ వ్యవసాయ సహాయకుల వారిచే షెడ్యూలింగ్ చేసే టెక్నికల్ సహాయకుని ద్వారా నమూనాలను సేకరించి తేమ శాతం, ఇతర నాణ్యతా ప్రమాణాలకు లోబడివున్న ధాన్యంను కొనుగోలు చేయడానికి అవసరమైన 75.70 లక్షల గోనె సంచులను, 200 పైగా జీపిఎస్ పరికరం రవాణా వాహనం నేటి వరకు సమకూర్చడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిమిత్తం మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.గ్రామ వ్యవసాయ సహాయకులచే షెడ్యూల్ చేయబడిన రైతుల ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. అందుకు తగిన గోనె సంచులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. రైస్ మిల్లుకు తరలించిన ధాన్యం రైస్ మిల్లులో సకాలంలో దిగుమతి చేసుకోవాలన్నారు. అన్ని ప్రమాణాలు సరిగా ఉన్నధాన్యంతో పాటు రైతులు రైస్ మిల్లుకు వెళ్లనవసరం లేదన్నారు. గోనె సంచులు, జీపిఎస్ అమర్చిచిన రవాణా వాహనం, కూలీల ఖర్చులు రైతులు భరిస్తే అందుకు సంబంధించిన సొమ్ము రైతు ఆధార్ అనుసంధానిత అక్కౌంటుకు జమ కాబడుతుందన్నారు. గోనే సంచులు, జీపిఎస్ అమర్చిన రవాణా వాహనం, కూలీల ఖర్చుల వివరాలు, రైతు ఎఫ్ టివోలో నమోదు చేయాలన్నారు. ఈ విషయాలను రైతులకు అవగాహన పరిచేందుకు బ్యానర్స్ ముద్రించి 120 రైతు భరోసా కేంద్రాల్లో వుంచడమైనదన్నారు. పిర్యాదులు స్వీకరించుటకు జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448, 7702003584, 7569562076, 7569597910 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తేమ శాతం 16 నుండి 17 వరకు ఉండేలా చూసుకొని ధాన్యంలో తాలు, తప్పలు మొదలైన వ్యర్థ పదార్థాలు గరిష్టంగా 1 శాతం మించకుండా చెడిపోయిన, రంగుమారిన, మొలకెత్తిన అంశాలపై రైతులందరికి స్పష్టంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఆరబెట్టుకొని పురుగులు తిన్న ధాన్యం గరిష్టంగా 5 శాతం మించకూడదని, వంకర తిరిగిన ధాన్యం 3 శాతం మించకుండా ఎ-గ్రేడ్ రకం కొనుగోలులో తక్కువ శ్రేణి ధాన్యం గింజలు గరిష్టంగా 6శాతం వంటివి భారత ప్రభుత్వం వారిచే నిర్దేశించిన అన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసుకొని కనీస మద్దతు ధర క్వింటాలుకు కామనం రకం రూ. 2183, గ్రేడ్-ఎ రకం రూ. 2203 బయోమెట్రిక్ విధానంలో తమయొక్క వ్రేలిముద్రలు వేసి ప్రభుత్వానికి విక్రయించే విధంగా రైతులకు పూర్తిస్థాయిలో సంబంధిత అధికారులు అవగాహన కల్పించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి ఆదేశించారు.

ముస్లిం మైనారిటీ మహిళల సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర-ఏలూరు: ముస్లిం, మైనారిటీ మహిళల సంక్షేమం, అభివృద్ధి, రక్షణకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని మాజీ ఉప ముఖ్య మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షులు కోరారు. ఎమ్. ఎల్. ఏ. క్యాంపు కార్యాలయంలో వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుల్తానా ఆధ్వర్యంలో బీడి కాలనీ కి చెందిన పలువురు తెలుగుదేశంకు చెందిన పలువురు ముస్లిం మహిళలు వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మంత్రి, తణుకు ఎమ్. ఎల్. ఏ. అభ్యర్థి కారుమూరి నాగేశ్వరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్. ఎమ్. ఆర్. పెదబాబు, ఎస్. కే. సురియా బేగం, వహీదా, ఎస్. కే. ఆసిమ్, నగేనా, షబీనా,ఎస్. కే. బడే సాహెబ్, రిజర్వాన్, మంచెం మైబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనే ఏఐటియుసి లక్ష్యం

విశాలాంధ్ర - గుడివాడ : కార్మిక హక్కుల సాధనకు ఏఐటియుసి నిరతరం పోరాటం చేస్తుందని ఏఐటియుసి జిల్లా కన్వీనర్, జిల్లా సిపిఐ కార్యదర్శి టి.తాతయ్య అన్నారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని ఏఐటియుసి కార్యాలయంలో శేషుబాబు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కృష్ణాజిల్లా ఏఐటియుసి కన్వీనర్ సిపిఐ జిల్లా కార్యదర్శి తాతయ్య మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే వేడుకలను వాడ వాడలా ఘనంగా నిర్వహించుకోవలన్నారు. ప్రపంచ కార్మికులు హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించుకోవడం వల్లే హక్కులను సాధించుకున్నామన్నారు. ఈ సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు గూడపాటి ప్రకాష్‌బాబు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ, కార్మిక సంఘాల నాయకులు రామకృష్ణ, వెంకన్న, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - గుడివాడ : బిల్లపాడు గ్రామ శివారు న్యూ మందపాడు, రిక్షా కాలనీకి చెందిన 100 మంది వైసిపి కార్యకర్తలు వెనిగండ్ల రాము సమక్షంలో టిడిపిలో చేరారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలో బిల్లపాడు, రిక్షా కాలనీ, మందపాడు న్యూ కాలనీకు చెందిన వైసిపి నాయకులు, మహిళాలు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళితో కలిసి వైసిపి కార్యకర్తలకు వెనిగండ్ల రాము పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో ఉన్న త్రాగునీటి సమస్య ఒకటి చాలు కొడాలి నాని మాజీ ఎమ్మెల్యే అవాడనికి అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రే వెంకటగిరి, వేముల శివ, వేములపల్లి భవాని, మీసాల సూరిబాబు, కనపర్తి నాగమల్లేశ్వరరావు, తోటగిరి సాయి, కొమ్ము చంద్రశేఖర్, కల్లేపల్లి రామకృష్ణ, పార్వతి, జన్ను వినయ్, బక్కా శివకుమార్, వేమూరి ఆంజనేయులు, వడ్డే కోటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళకు అండగా మైత్రీ ఫౌండేషన్

విశాలాంధ్ర- పెడన : ఒంటరి మహిళకు మైత్రి ఫౌండేషన్ అండగా నిలిచి వితరణ అందించారు.పెడన పట్టణంలోని 10 వ వార్డు రాజీవ్ నగర్ కాలనీ కి చెందిన కందుకూరి సంతోషమ్మ (36) భర్త సుమారు నెల రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. పిల్లలు లేరు. ప్రస్తుతం ఒంటరిగా ఉంటూ ఇల్లు కూడా గడవక ఇబ్బందులు పడుతుండడం గమనించిన స్థానికులు సాయం చేయమని మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్‌ను సంప్రదించగా వెంటనే స్పందించిన ఫౌండేషన్ ప్రతినిధులు ఈరోజు ఆ మహిళకు 2 నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు వితరణ చేశారు.ఈకార్యక్రమంలో కాలనీ పెద్దలు బైలపాటి తుకారం, రాజు , మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్,కార్యదర్శి రాధా కృష్ణ, సభ్యులు బసవ,వక్కంటి రమాదేవి,రిలాక్స్ ప్రసాద్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర- దేవరపల్లి : గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మార్టిన్ లూథరన్ ఆదివారం ఎన్నికల ప్రచారం. దేవరపల్లిలో గోపాలపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి లక్ష్మీపురం కురుకూరు పల్లంట్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్టిన్ లూథరన్ మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తూనే దేశానికి రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుం దన్నారు. ట రాష్ట్రంలో కాంగ్రెస్ పారీ అధికారంలోకి వస్తే పోలవరం ప్రాజెక్ట్ విశాఖ పట్నం ఉక్కు కర్మాగారం రాజధాని నిర్మాణం పనులు చేపడతామని అన్నారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేకహోదా తీసుకు వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి జేష్ట సతీష్ బాబు దేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెలగా రామకృష్ణ గోపాలపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టపర్తి రామ్మోహనరావు పీసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కాకర్ల శ్రీహరిబాబు సీనియర్ కాంగ్రెస్ నేతలు కౌలూరి రత్నరాజు దాసరి కుటుంబరావు గుత్తికొండ సూరిబాబు పాకా చిన్నబ్బులు సిపిఎం నాయకులు ఎస్.కె భగత్ కొత్త గుండె రత్నాజీ తదితరులు పాల్గొన్నారు

ప్రార్థనా కార్యక్రమాల్లో వైసీపీ అభ్యర్థి వేణు

విశాలాంధ్ర - రాజ మహేంద్రవరం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ రాజమండ్రి రూరల్ మండలం పిడింగొయ్యి,కవలగొయ్యి గ్రామంలోని పలు చర్చ్ ల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమంలో పాల్గొన్నారు, బుచ్చయ్య నగర్‌లోని సోమాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలకు హాజరయ్యారు.పీడింగొయ్యి గ్రామంలోని యాదవుల చర్చ్, బుచ్చయ్య నగర్లోని రాక్ చర్చ్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలు, సోమాలమ్మ తల్లి జాతర వేడుకలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రేలంగి సత్యనారాయణ, బోప్పన సుబ్బారావు, రాఘవరెడ్డి, జాజులశ్రీను, రేలంగి పెద్ద సత్యనారాయణ, వేముల యేసుబాజు, ఇబ్రాహీం బాషా,ఎరికే దుర్గారావు, మద్దిలరమణ, తెల్లమేకల సత్యనారాయణ, మాదబత్తుల రాజు, మారిశెట్టి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నేడు గూడూరి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : వైసీపీ రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఈ నెల 22వ తేదీన సోమవారం నామినేషన్ వేయనున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని సీట్లు గెలుచుకుని తీరుతుందని, రాష్ట్రానికి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని గుదూరి అన్నారు. స్థానిక తిలక్ రోడ్‌లో వైసిపి పార్లమెంట్ కార్యాలయంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో గూడూరి మాట్లాడుతూ సోమవారం ఉదయం 10.45 గంటలకు బి%-%ఫారమ్‌తో పాటు మూడు సెట్ల నామినేషన్ పత్రాలను తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారికి అందచేస్తానని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేసారన్నారు. ఆ పథకాల ద్వారానే వై నాట్ 175 నినాదంతో అన్ని ఎమ్మెల్యే సీట్లు, 25 పార్లమెంట్ స్థానాలు గెలుచుకుని తీరతామని ధీమా వ్యక్తం చేసారు. 4.78 కోట్ల రూపాయలను సంక్షేమ పథకాల ద్వారా డిబిటి ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లోకే జమచేసారని, దాని ద్వారా రాష్ట్రంలో 12 శాతం ఉన్న పేదరికం 4.8 శాతానికి జగన్ తగ్గించగలిగారన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యానికి జగన్మోహన్ రెడ్డి అగ్రతాంబూలం ఇచ్చారని, అందువల్లనే ఆయన ప్రజల దృష్టిలో దేవుడిగా మారారన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలను ఆధునికీకరణ చేసి ఇంగ్లీష్ మీడియం, టోఫెల్ విద్యా విధానాన్ని అమలు చేసారని, ఆరోగ్యశ్రీ పథకాన్ని 25 లక్షలకు పెంచడం ద్వారా ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందేలా భరోసా ఇచ్చారన్నారు. వేయ్యేళ్ల చరిత్ర కలిగిన రాజమహేంద్రవరం నగరాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంతో పాటు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, ఐటి హబ్, మెడికల్ టూరిజం వంటివి తన ప్రధాన లక్ష్యంగా ఎంచుకున్నట్టు వివరించారు. వైసిపి నాయకులు నందెపు శ్రీనివాస్, కానుబోయిన సాగర్, గూడూరి రాధిక, పాలసానపల్లి హనుమంతరావు, మానే దొరబాబు, కడలి వెంకటేశ్వరరావు, గుత్తుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గెలిస్తే మరింత అభివృద్ధి

దేవుని సన్నిధిలో నామినేషన్ పత్రాలపై సంతకం చేసిన భరత్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: రాజమండ్రి నగర వాసులకు అత్యంత ప్రీతి పాత్రుడు, ఇష్ట దైవం..గోదావరి చెంతన కొలువై యున్న శ్రీ కోటి లింగేశ్వరుడు, శ్రీ పార్వతీ మాత సన్నిధిలో నామినేషన్ పత్రాలపై సంతకం చేసి నట్లు రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ తెలిపారు. ఆది వారం నగరంలోని కోటి లింగేశ్వర స్వామి ఆల యాన్ని సందర్శించిన ఆయన తొలుత విజయ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నామినేషన్ పత్రాలను కోటి లింగేశ్వరునికి, అమ్మవార్లకు చూపించి వాటిపై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ నాకు అత్యంత ఇష్టమైన దైవం పరమేశ్వరుడు అన్నారు. ఎన్నికల నామినేషన్ పత్రాలను స్వామి సన్నిధిలో పూరించడం ఒక సెంటిమెంట్ అన్నారు. ఆ పరమేశ్వరుని సన్నిధిలో ఏ కార్యక్రమం తలపెట్టినా దిగ్విజయం అవుతుందన్నారు. ఎంపీగా రాజమండ్రి నగరాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించానని, ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మరింత అభివృద్ధి చేస్తాను అన్నారు. రాజమండ్రిని ప్రపంచంలోనే అద్భుత నగరంగా, విశ్వ నగరంగా తీర్చిదిద్దాలన్నదే తన ముందున్న సంకల్పం అన్నారు. దేవుని ఆశీస్సులు, నగర ప్రజల మద్దతుతో ఎమ్మెల్యేగా గెలిస్తాననే ధీమాను వ్యక్తం చేశారు. నగరంలో చేసిన అభివృద్ధి పట్ల ప్రతీ ఒక్కరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేను చేసిన అభివృద్ధే నాకు శ్రీరామ రక్షగా నిలుస్తుందని భావిస్తున్నాని, పార్టీ శ్రేణులు అలుపెరగకుండా ఎంతో కష్టపడుతున్నారని ఎంపీ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ఛైర్మన్ మార్గాని నాగేశ్వర రావు, మార్గాని సురేష్, అరిగేలా బాబు, సుభాష్ రెడ్డి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేలంగిలో ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - కరప : కరప మండలం వేలంగి గ్రామంలో కూటమి పార్టీల జనసేన అభ్యర్థి పంతం నానాజీ కుమారుడు పంతం సందీప్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వేలంగి గ్రామ నాయకులు వెంకన్న రావు చౌదరి, గరగ జమ్మి, ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ సూపర్ సిక్స్ పథకాలు ప్రయోజనాలు ప్రజలకు తెలియజేస్తూ పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి జయేంద్ర బాబు, యండమూరి గ్రామ సర్పంచ్ మారెళ్ళ శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బందారు మురళీకృష్ణ, పట్టాభి, తదితర నాయకులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయానికి జగన్ పెద్దపీట

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: సామాజిక న్యాయం గురించి మాటలు చెప్పడమే కాకుండా చేతల్లో చూపించిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఓ.ఎన్.జి.సి. ఎక్స్ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్, ఆలిండియా ఓఎన్‌జిసి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూని యన్ ప్రెసిడెంట్ డి.ఎం.ఆర్. శేఖర్ ,భవాని దంపతులు పేర్కొ న్నారు. ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి సమక్షంలో శనివారం పాయక రావుపేటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిద్దరికీ స్థానిక పేపర్ మిల్ మెయిన్ గేట్ ఎదురుగా గల శ్రీ కృష్ణ సాయి కళ్యాణ మండపంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీడర్ టీ.కె .విశ్వేశ్వర్‌రెడ్డి అభినందన సత్కారం నిర్వహించారు. ఈసందర్భంగా డిఎంఆర్ శేఖర్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నో ఆశయాలతో , ఆశలతో సామాజిక న్యాయం అమలు చేస్తారన్న ఉద్దే శంతో జనసేనలో చేరిన ప్పటికీ నిరాశ మిగిలిందన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు బాగా చదువుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలలను సీఎం జగన్ తీర్చిదిద్ది, సౌకర్యాలు కల్పించి ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెడితే దాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యతిరేకించడం వింతగా అనిపించిందని శేఖర్ పేర్కొన్నారు. ఇలా వ్యతిరేకించడం మంచిది కాదని కూడా చెప్పామని ఆయన అన్నారు. సామాజిక న్యాయం గురించి చెప్పడమే కాకుండా ఆచరణలో చేసి చూపిస్తున్న సీఎం జగన్ విధానాలు నచ్చి, ఏఎస్సీలకు, బిసిలకు ఇస్తున్న ప్రాధా న్యత గ్రహించి వైసిపిలో చేరినట్లు ఆయన తెలిపారు. టికెట్ కోసం తాను వైసీపీలో చేరలేదని ఆయన చెప్పారు. టీడీపీ,బిజెపిలతో జతకట్టిన జనసేన విధానం ఏమిటో వేరే చెప్పనవసరం లేదన్నారు. జగన్ నిబద్దత, చెప్పిన ప్రకారం చేస్తున్న విధానం తమను ఆకట్టుకు న్నాయని అయన అన్నారు. అనసూరి పద్మలత, జీవకారుణ్య సంఘం చైర్మన్ బర్రే కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రహిత 'ర్యాలీ' లక్ష్యం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : రక్కసి కోరల్లో ర్యాలీ గ్రామం కూరుకుపోయిందని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో జరిగిన ప్రజా గళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బండారు సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, తెలుగు రైతు నాయకులు ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో విచ్చలవిడిగా గంజాయి దొరుకుతుందని, అరికట్టడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారని సత్యానందరావు ఆరోపించారు. ర్యాలీ గ్రామంలోనే సుమారు 30 మంది గంజాయికి బలై ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారిలో యువకులు అధికంగా ఉన్నారని వారి మరణంతో వారి కుటుంబ సభ్యులు,చిన్నచిన్న పిల్లలు అనాథలుగా రోడ్డు మీద పడ్డారని బాధను వ్యక్తం చేశారు. మిగిలిన యువత ఈ గంజాయి రక్కసికి బలి కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఒకసారి అవకాశం ఇస్తే గంజాయి రహిత ర్యాలీగా తీర్చిదిద్దుతానని సత్యానందరావు అన్నారు. జనసేన ఇంఛార్జీ బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ ర్యాలీ గ్రామంలో అనేక సమస్యలు కొట్టిమిట్టాతున్నాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సోదరుడు సత్యానందరావు సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో అన్ని వర్గాల వారికీ న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మెర్ల నాగేశ్వరరావు, ముదునూరి వెంకట్రాజు(గబ్బర్ సింగ్), ఆకుల రామకృష్ణ, పేరిచెర్ల పుల్లంరాజువర్మ, మద్దూరి సుబ్బారావు, కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాధం, గెద్దం సుధ, పాలంగి రవిచంద్ర మరియు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ ముఖ్య తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, యూనిట్ ఇంఛార్జీలు, బూత్ ఇంఛార్జీలు, మొదలగువారు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు లారీడ్రైవర్ మృతి

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని చొప్పెళ్ల గ్రామంలో ప్రమాద వశాత్తు లారీ డ్రైవర్ ఆదివారం మృతి చెందినట్లు స్థానిక ఎస్సై శ్రీను నాయక్ తెలియజేశారు. వివరాలు ప్రకారం కొత్తపేట మండలం మదల మెరక గ్రామానికి చెందిన పెద్దరెడ్డి రాజు (32)అనే యువకుడు ఐదు సంవత్సరాలుగా లారీ డ్రైవర్‌గా పనిచే స్తున్నాడు. అయితే ఆదివారం తెల్లవారు జామున చొప్పెల్ల గ్రామం లో ఉన్న ఒక ఇటుక బట్టీవద్ద మట్టితో ఉన్న లారీ అన్లోడింగ్ చేయ దానికి వాహనాన్ని వెనుక వైపు కదిలించగా ప్రమాదవశాస్తు లారీ బోల్తాపడి రాజు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసిదర్యాప్తు చేసి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలియజేశారు.

అభ్యర్థులకు బీ ఫారాల అందజేత

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పార్లమెంట్ ఎంపీ, అసెంబ్లీ అభ్యర్థులు ఐదుగురికి బిఫారంలను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదివారం అందజేశారు. వేగుళ్ల జోగేశ్వరరావు(మండపేట), అయితాబత్తుల ఆనందరావు(అమలాపురం), దాట్ల సుబ్బరాజు (ముమ్మిడివరం), గంటి హరీష్ మాథుర్(అమలాపురం ఎంపి అభ్యర్థి), బండారు సత్యా నందరావు(కొత్తపేట), వాసంశెట్టి సుభాష్ (రామచంద్రపురం) బి ఫారంలు అందుకున్నారు.

నేడు టీడీపీ అభ్యర్థి సుభాష్ నామినేషన్

విశాలాంధ్ర - కాజులూరు : రామచంద్రాపురం నియోజకవర్గం తెలుగు దేశం, జనసేన, బిజెపి పార్టీల కూటమి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ నుండి సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్న వాసంశెట్టి సుభాష్ తమ నామినేషన్ పత్రాలను రామచంద్ర పురం ఆర్డీఓ కార్యాలయంలో సమర్పించను న్నారని నారా లోకేష్ యువ జన ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చుండ్రు వీర్రాజు చౌదరి తెలిపారు. నామి నేషన్ ప్రక్రియలో భాగంగా సోమవారం ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామిలి వారి దేవాల యం నుంచి ర్యాలీగా బయలుదేరి రామచంద్రపురం ఆర్డీవో ఆఫీస్‌కి చేరుకోవాలన్నారు. మన ప్రియతమ నాయకుడు వాసంశెట్టి సుభాష్‌ని ఎమ్మె ల్యేగా గెలిపించాలని, అహర్నిశలు కష్టపడుతున్న నాయకులు కార్య కర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నేను సైతం అంటూ ప్రతి ఒక్కరూ భావించి జన ప్రభంజనమై కదిలి సుభాష్ అఖండ విజ యానికి కృషి చేయాలన్నారు. బీజేపీ, జనసేన, తెలుగుదేశం కార్య కర్తలు, నాయకులు, అభిమానులు, అందరూ హాజరై ఈ ర్యాలీని విజయవంతం చేయాలని చుండ్రు వీర్రాజు చౌదరి కోరారు.

నామినేషన్‌కి భారీగా తరలిరండి

వైసీపీ అభ్యర్థి విశ్వరూప్ పిలుపు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం అసెంబ్లీ వైకాపా అభ్యర్థిగా సోమవారం ఉదయం 10,45 నిమిషాలకి నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. ఆదివారం స్థానిక ఎండూరి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో విశ్వరూప్ మాట్లాడుతూ సోమవారం ఉదయం 8 గంటలకు తన స్వగృహం నుండి ఊరేగింపు ప్రారంభం అవుతుందని కిమ్స్ హాస్పిటల్ ఎర్ర వంతెన మీదుగా ఆర్డీవో కార్యాలయంకి చేరుతుందని 10,45కి ఆర్డీవో కేశవ వర్ధన్ రెడ్డి ఎదుట నామినేషన్ పత్రాలు దాఖలు చేయటం జరుగుతుందని వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలి వచ్చి తనను ఆశీర్వదిం చాలని విశ్వరూప్ కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, వంటెద్దు వెంకన్నాయిదు, ఎంపీపీ కె భాగ్యలక్ష్మి బాబు, చెల్లుబోయిన శ్రీను, జడ్పిటిసిలు, పందిరి శ్రీహరి, గెద్దం సంపదరావు, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, నానిరాజు, తిక్కిరెడ్డి వెంకటేష్, ఈతకోట శ్రవణ్, ఉండ్రు వెంకటేష్, ఉండ్రు బాబ్జి, కొనుకు బాపూజి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందని, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జగ్గంపేట అసెంబ్లీ టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం నీలాద్రిరావు పేట గ్రామానికి చెందిన పలువురు జెడ్ రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి నెహ్రూ పార్టీ కండువాలు వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని దాంట్లో భాగంగానే నీలాద్రి రావు పేట గ్రామం నుండి సగరులు ,దళితులు సుమారు 35 కుటుంబాలు వారు తెలుగుదేశం చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల బాబ్జి, నీలాద్రి రావుపేట టిడిపి అధ్యక్షులు కురుకూరి వీర వెంకట చౌదరి, బీసీ సెల్ మండల అధ్యక్షులు తంగెళ్ల అప్పారావు, బీసీ నాయకులు నక్క కృష్ణ, యువ నాయకులు ఐవి రాంబాబు, కందుల భద్రరావు, కురుకూరి శ్రీనివాస్, కురుకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పెరుగుతున్న రాజకీయ 'వేడి'

విశాలాంధ్ర - కూచిపూడి : వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలతో గ్రామాలలో రాజకీయవేడిప్రజ్వరిల్లుతోంది. దీనిలో భాగంగానే పామర్రు నియోజకవర్గానికి తలబడుతున్నప్రధాన పార్టీ అభ్యర్థులు మైకుప్రచారాలతో ఊదరగొ డుతున్నారు. అధికార పార్టీ తరపున తిరిగి రంగంలో నిలిచిన ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి (ఎన్ డి ఏ) అభ్యర్థి వర్ల కుమార్ రాజా ప్రచారంలో దూసుకు పోతున్నారు. అలాగే ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీఐ, సీపీఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు డివై దాస్ వీరిద్దరి కంటే ప్రచారంలోవెనకబడినట్టుగానే కనిపిస్తోంది. వైయస్సార్సీపి, టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా అభ్యర్థుల రక్తసంబంధీకులతో పాటు కుటుంబ సభ్యులు సైతం వేరువేరుగా ప్రచా రాల్లో పాల్గొంటున్నారు.

సాయినాధునికి స్వర్ణ కిరీటము బహూకరణ

విశాలాంధ్ర - యానం : కేంద్ర పాలిత ప్రాంతమైన యానంలో శివాలయ ప్రాంగణంలో గల శ్రీ షిరిడి సాయినాధుని 189వ జన్మదిన వేడుక శ్రీరామనవమి రోజున జరిగిన సంద ర్భంగా ఆదివారం యానం, పరిసర ప్రాంత భక్తుల సహకారంతో శ్రీ షిరిడి సాయినాధునికి సుమారు 320 గ్రాముల స్వర్ణ కిరీట మును (సుమారు 25 లక్షల రూపాయలు) అలంకరించారు. ఈ సందర్భంగా యానం లోని వర్తక వ్యాపారులు, రైస్ మిల్లర్స్, భక్తుల సహకారంతో సుమారు 3000 మందికి అన్నసమారాధన కార్యక్రమాన్ని శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయి ధార్మిక ప్రచార కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా జరిపించారు.

ఘనంగా రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మల్లేపల్లి అన్నపరాజు పేటలో శ్రీ శివ రామకృష్ణ ఆశ్రమంలో రాచపల్లి రమణ సేవాశ్రమాధిపతి స్వామి రామానంద వారి సమక్షంలో గ్రామ పురోహితులు చింతా అరుణకుమార్ శర్మ అధ్యక్షతన శ్రీ రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ట ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. గుంటూరు జిల్లా తాడేపల్లి శ్రీ సత్య జ్ఞాన హరిహర ఆశ్రమ పీఠాధిపతి పూజ్యశ్రీ పర ప్రణమానంద భారతి స్వామీజీ వారి కరకమలములతో శ్రీ రాధాకృష్ణ విగ్రహ స్థాపన జరిపించారు.శ్రీ శివరామకృష్ణ ఆశ్రమ వ్యవస్థాపకులు బలిరెడ్డి కృష్ణార్జున (అసంగానంద స్వామి), ధర్మపత్ని రమణమ్మ దంపతుల చేతుల మీదుగా హెూమాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రాజమండ్రి వాస్తవ్యులు సత్య గోపీనాథ దాసాజీ ఆర్థిక సహా యంతో రాధాకృష్ణుల విగ్రహాలను సమర్పించారు. అనంతరం గ్రామస్తుల సహాయ సహ కారాలతో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జ్యోతుల నెహ్రూ, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోట నర సింహం తనయుడు తోట రాంజీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

మహంకాళి అమ్మవారి గుడిలో అన్నసమారాధన

విశాలాంధ్ర - రౌతులపూడి : రౌతులపూడి మండలం గిడజాం గ్రామములో తంటపు రెడ్డి బలరాం కూతురు గోవిందమ్మ నిర్మించిన మహంకాళి అమ్మవారి గుడి వద్ద గ్రామ ప్రజలు ఘనంగా అన్న సమారాధన నిర్వహించారు. పరిసర గ్రామాలలో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ఎందరికో ఆర్థిక సహాయం అందిస్తూన్న గంట గోపి లక్ష్మీ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇచ్ఛాపురం వెంకటేశ్వరరావు, పడాల శ్రీను, బండారు సూరిబాబు, అగ్గి, స్వర్ణ శ్రీను ఆధ్వర్యంలో పట్టణం, గిడజ గ్రామాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలో మల్లేపల్లి గ్రామంలో జాతీయ రహదారి పక్కనున్న అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఆది వారం రాజానగరం మండలం రాయుడు పాకలు గ్రామానికి చెందిన నల్లమిల్లి అప్పారావు కుమారుడు వెంకన్న బాబు దుర్గా వరలక్ష్మి దంపతులు ఆధ్వ ర్యంలో వారి ఆర్థిక సహాయంతో ఘనంగా ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగ నిర్వ హించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో హెూమాలు నిర్వహించి, వేదమంత్రాల నడుమ వెంకన్నబాబు,దుర్గాదేవి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, తోట రాంజీ విచ్చేసి స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సుమారు 4000 మందికి భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు.

ఘనంగా అంబటి వర్ధంతి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఘనంగా అంబటి బ్రహ్మణ య్య వర్ధంతిని దివిసీమలో నిర్వహించారు. దివంగత మచిలీపట్నం మాజీ పార్ల మెంట్ సభ్యులు, శాసన సభ్యులు అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు అంబటి బ్రహ్మణయ్య వర్ధంతిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు తనయుడు, యువనాయకుడు వికాస్ అంబటి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో ఆదివారం అంబటి వర్ధతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు ళ్ళ అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మణ, వేకనూరు పార్టీ అధ్యక్షులు మాదివాడ రత్తయ్య, కర్రా సుధాకర్, బిసి నాయకులు, మోగావత్తు గోపి, లుక్కా శ్రీను, అడపా వెంకటేశ్వరరావులతో పాటు వైసిపి నేతలు జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఆకుల శేషుబాబు, లతో పాటు పలువురు ఆ పార్టీ నేతలు పాల్గొని ఘనంగా నివాళ్ళు అర్పించారు.

భగ్గుమంటున్న "సూరీడు"

విశాలాంధ్ర-కూచిపూడి: గత వారం రోజులుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో నిప్పులు చెరుగుతున్న సూర్యుడు ఆదివారం ఒక అడుగు ముందుకేసి ఉదయం 6.30 గంటల నుంచే తన ప్రతాపాన్ని తనకున్న డిగ్రీల ద్వారా ప్రజలకు చూపించి హెూ ఒత్తించారు. ఉదయం ఏడు గంటలకే 27 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతతో ప్రారంభమైన ఆదివారం క్రమేణాగంట గంటకు పెరుగుతూ మధ్యాహ్నం ఒంటిగంటకు 40 డిగ్రీలకు చేరుకుంది. దీనికి తోడు ఉదయం 9 గంటల నుంచి వేడిగాలులు,వడగాలులు వీచటంతో ప్రజలు రోడ్డుమీదికి రావడానికి భయపడ్డారు. ఈ సమయంలో ఇళ్ళ దగ్గరే ఉండి కాలక్షేపం చేశారు.. ఈ ఉష్ణోగ్రతలకుఏసీలు పనిచేయక, పంఖాలుకుసైతం గాలి తగ్గింది. ఈ సందర్భంగాపలువురు సమీపంలోని చెట్ల నీడలను ఆశ్రయించారు.. అలాగే మధ్యాహ్నం నుంచి పెరిగిన ఉష్ణోగ్రతలు సాయంత్రంకు కొంతమేరకుతగ్గినా వేడిగాలులే వేశాయి. పలు ప్రైవేట్ ఆస్పత్రులలో వడదెబ్బ బాధిత రోగుల సంఖ్య పెరుగుతోంది.

రబీపై అన్నదాతల ఆశలు

- గ్రామాల్లో వరి కోతలు ప్రారంభం
- అనుకూలించిన వాతావరణం
- ఎకరాకు 50 నుంచి 55 బస్తాల దిగుబడి అయ్యే అవకాశం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : కపిలేశ్వరపురం మండలం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వెన్నుచూపక ఏరు వాక సాగించిన అన్నదాతల కష్టం ఫలించనుంది. చెమట చుక్క చిందించి నేల తడిపిన శ్రమకు తగ్గ ఫలితం దక్కే రోజు వచ్చేసింది. సాగునీటి కష్టాలు కూడా గట్టెక్కించిన రైతన్నలు స్వేద సేద్యంచేసిపంట లక్ష్మీని ఇంటికి తెచ్చే ప్రయత్నంలో ఉన్నారు. ముందుగా వరి నాట్లు వేసిన రైతులు వరి కోతలు ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ ఏడాది వాతావరణం అనుకూలించడంతో రబీ దిగుబడులపై అన్నదాతలు ఆశలు పెట్టుకున్నారు.

అనుకూలించిన వాతావరణం : రబీ ప్రారంభం నుంచి అన్నదాతలకు వాతావరణం అనుకూలిం చిందనే చెప్పవచ్చు. సాధారణంగారబీచివర్లో దోమ పోటు, వివిధ రకాల తెగుళ్ల వరి పంటను ఆశిం చాయి. రబీ ప్రారంభం నుంచి తెగుళ్ల, పురుగుల ఉధృతి తక్కువగా ఉండడంతో రైతన్నలకు పురుగు మందులపై పెట్టే పెట్టుబడి గణనీయంగా తగ్గింది. దిగుబడి గత ఏడాదిని మించి ఉంటాయని వ్యవ సాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఎకరాకు సరాసరి సుమారు 50 నుంచి 55 బస్తాలు దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు భావిస్తున్నారు. గత ఖరీఫ్‌లో దిగుబడి ఆశాజనకం గానే ఉన్నప్పటికీ, ఖరీఫ్ దిగుబడులను మించి, రబీ దిగుబడులు ఉంటాయని రైతన్నలు ఆశలు పెట్టుకున్నారు. వారి ఆశలకు అనుగుణంగా వాతావ రణం, పకృతి సహకరించడంతో అన్నదాత ల ఆశలు మొలకెత్తుతున్నాయి.

ప్రారంభమైన వరి కోతలు : మండపేట, రామచంద్రపురం నియోజవర్గాల పరిధిలోని మండ పేట, రాయవరం,కపిలేశ్వరపురం, రామచంద్రా పురం, కే గంగవరం, కాజులూరు 99, మండలాల్లో 583 ఎకరాల్లో రబీ వరి సాగు చేపట్టారు. రాయ వరం మండలంలో 14, 509, మండపేటలో 16,296, కపిలేశ్వరపురం 15,758 రామచంద్ర పురంలో 18,120 కే గంగవరంలో 15,444 కాజు లూరు మండలంలో 19,456 రబీ సాగు చేస్తు న్నారు. క్లస్టర్ పరిధిలో సుమారుగా 90 శాతం మేర ఎంటియు 3626 (బొండాలు) రకాన్ని సాగు చేయగా, మిగిలిన 10 శాతం 11 21 (శ్రీ ధృతి) రకాన్ని, అరెన్నార్ 34449 తదితర రకాల్ని సాగు చేశారు. ఇప్పటికే పంట పక్వానికి రావడంతో వరి కోతలు సిద్ధంగా ఉన్నాయి. వరి కోత యంత్రాలతో కోతలు ప్రారంభించారు.

దోమపోటు లేదు : గతంతో పోలిస్తే ప్రస్తుత రబీలో దోమపోటు ప్రభావం లేదనే చెప్పాలి, దిగుబ డులపై ఆశలు పెట్టుకున్నా. ఖరీఫ్ మాదిరిగానే రబీ రైతులను గట్టెక్కిస్తుందని ఆశిస్తున్నాం. లిలినాలుగు ఎకరాల కౌలు రైతు కోశెట్టి సూర్యనారాయణ.

దిగుబడి బాగుంది : ఈ ఏడాది కనీస దిగుబడులకు ఢోకా ఉండదు. రబిల్లో తెగుళ్లు అం తగా ఆశించలేదు. తెగుళ్లు,పురుగులు పంటలను అంతగా ఆశించకపోవడంతో పెట్టుబడి ఖర్చు తక్కువగానే అయ్యింది. ఎకరాకు 55 బస్తాల వరకు దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. పక్వానికి వచ్చిన పొలాల్లో వరి కోతలు రైతులు ప్రారంభించారు. ఉగాది తర్వాత వరి కోతలు ఊపొందుకుంటాయి. **(అగ్రికల్చర్ ఏవో. కెవిఎస్. రమేష్ కుమార్) కపిలేశ్వరపురం మండలం.**